Regd No H NL 10

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 20 2-76

కల్చురు 9672
వరివిత్తనాలు
నావద్ద కొత్తరకం మొలగొలుకులు కల్చురు 9672 అసలైన విత్తనాలు దొరకును. తూము రూ 50 లు మాత్రమే.
అధిక దిగుబడినిచ్చు వరివంగడాలు పండించు రైతు.
వెముకుల రమణయ్య
విడవలూరు - నెల్లూరుజిల్లా:

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెలూరు శ్రీరామమూర్తి సంచిక 8

20 2 76 నుండి
శేష్‌మహల్‌లో
విజయావారి
శ్రీ రాజేశ్వరి విలాస్
కాఫీక్లబ్
(ఈస్టమన్ కలర్)
రంగమహల్‌లో
27—2—76 నుండి
అంతులేని కథ

# వీరేంద్రపాటిల్ కాంగ్రెస్‌లో చేర్తాడా?

## పి. వి. నరసింహారావుకు గవర్నర్ పదవి?

( మా హైదరాబాదు విలేఖరి )

తమిళనాడులో ఉభయ కాంగ్రెసుల విలీనం చాలాకాలంగా అనుకుంటున్నదే. కామరాజ్ బ్రతికుండగానే దీనికి పునాదులు పడినా, ఈపని అప్పుడే పూర్తయివుంటే ఇంకా శోభస్కరంగా వుండేది.

సంస్థా కాంగ్రెసు అగ్రనాయకులు ఎంతగా దాచిపెట్టాలనుకున్నా కామరాజ్ గత రెండు మూడేళ్ళలో చేసిన ప్రతిపనీ రెండు కాంగ్రెసు సంస్థలనూ విలీనం చేయడానికేనని యీనాడు స్పష్టమైందికదా! దక్షిణాదిన సంస్థాకాంగ్రెసుకు ఒక కర్నాటకంలో మిగిలింది నిజలింగప్ప, బలహీనమవుతున్న వీరేంద్రపాటిల్ బృందం.

కర్నాటకలో వీరేంద్రపాటిల్‌ను కాంగ్రెసులోకి ఆకర్షించుకొనే తెరమరుగు ప్రయత్నాలుకూడా జరుగుతున్నాయి. కర్నాటక ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల మధ్య కీచులాటలు సద్దుమణగలేదు. అంతా ప్రశాంతంగా ఉన్నదని ముఖ్యమంత్రి చెప్తున్నా, తనకందుతున్న రిపోర్టులు మాత్రం తద్వ్యతిరేకంగానే వున్నాయని ప్రధాని బహిరంగంగానే చెప్పారు. అయినా స్వాతంత్ర్యయోధుల సభలో మాట్లాడుతూ పదవిలో వున్నవారిని గద్దె దింపే యత్నం కూడదని కాంగ్రెసు వాదులకు హితవు చెప్పారు; జాతీయ ప్రయోజనాన్నే దృష్టిలో పెట్టుకోవాలన్నారు

సంస్థా కాంగ్రెసు కాంగ్రెసులో విలీనం కావడం సాధ్యమనే విశ్వాసముంది. గుజరాత్‌లో మినహాయిస్తే ఆ పార్టీ అన్ని రాష్ట్రాలలోనూ నామమాత్రమే అయింది కదా! గుజరాత్‌లోకూడా జనతాఫ్రంట్‌గానే నిలిచింది. జనతాఫ్రంట్‌వల్ల బాగుపడింది జనసంఘం; పూర్తిగా బలహీనపడింది సోషలిస్టుపార్టీ జనతాఫ్రంట్ బీటలువారి ఏనాడైనా ముక్కలుచెక్కలు అయి జనసంఘంగా మిగిలిపోయే ప్రమాదం కనపడుతుంది. సంస్థా కాంగ్రెసుకూడా నామమాత్రావశిష్టమవుతుంది. హితేంద్రదేశాయి యీ విషయాన్ని ఆదిలోనే గ్రహించాడు

కాంగ్రెసుతో జాతీయస్థాయిలో పోటీ చేయగల పార్టీ నిర్మాణం ప్రశ్న చాలా వెనుకకు పోయింది. ఎంతసేపూ కాంగ్రెసు నుండి తప్పుకున్నవారు, వ్యక్తిగతమైన ప్రతిష్ఠగలవారే దానికి వ్యతిరేకంగా పార్టీలను నిర్మాణం చేయాలని ప్రయత్నించి విఫలులవుతున్నారు.

మనముఖ్యమంత్రి నేటిరాజకీయాంశాలను అవగాహన చేసుకున్నవాడు కనుక నే ప్రధాని ఇంగితం తెలిసి వ్యవహారాలను చక్కబెట్టుకుంటున్నాడు జిల్లాలలో వున్న ముఠారాజకీయాల తెలిసి, జాతీయప్రయోజనాన్నే దృష్టిలోవుంచుకొని కార్యక్రమాలు సాగిస్తున్నాడు. ఈ వారంలో మంజీరా నదిపై సింగూరు ప్రాజెక్టు శంకుస్థాపన కర్నాటక్ ముఖ్యమంత్రి దేవరాజ్ అర్స్ చేయడం యీ సామరస్య ధోరణిలో భాగమే ఏప్రిల్‌లో జరగబోయే పోచంపాడు ఉత్తరకాల్వకు శంకుస్థాపన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్. బి. చవాన్ చేస్తారు. ఈవిధంగా ఇరుగుపొరుగు రాష్ట్రాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా సత్సంబంధాలు పెంచుకుంటున్నారు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు.

ప్రధాని ఇందిర పవనార్‌లో వినోబాను యీ నెలలో కలియడంతో జాతీయస్థాయిలో రాజకీయాలు కొత్తమలుపు తిరిగే సూచనలు కనపడుతున్నాయి. ప్రతిపక్షాలతో కాంగ్రెసు సంబంధాలు ఎట్లా వుండేది నిర్ణయమవుతుంది. అందులో భాగంగానే కర్నాటక కాంగ్రెసు రాజకీయాలు ఒడ్డున వేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి మార్పుజరిగి, వీరేంద్రపాటిల్ కాంగ్రెసులో పునఃప్రవేశం జరగవచ్చునని రాజధాని రాజకీయవర్గాల అంచనా.


మన రాష్ట్రంవరకుకూడా రాజకీయాల్లో

—కొరవ 7 వ పేజీలో

ఉత్తమ వ్యవసాయ పరికరముల ఉత్పత్తిలో అనేక సంవత్సరములనుండి అగ్రగాములైన
కిర్లోస్కర్ యొక్క సలహా మరియు సేవగల కిర్లోస్కర్ ట్రాక్టరు కాని

ప్రపంచ
ప్రఖ్యాతిగాంచిన
కిర్లోస్కర్
ట్రాక్టర్ డి 4006 కె

సేల్స్ అండ్ సర్వీసు-
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
338, రాష్ట్రపతిరోడ్ - సికింద్రాబాద్-500003




ఎక్కువపని చేయించండి
అధిక లాభాలు పొందండి!
కిర్లోస్కర్ ట్రాక్టర్—
పశ్చిమ జర్మనీ సాంకేతిక సహకారంతో నిర్మించబడినది.
ఎక్కువ పనిచేయటానికి అదర్శవంతమైన ట్రాక్టరు.
ఎయిర్ కూల్డ్ ఇంజను వుండుట ఒక ప్రత్యేకత!
ఈ గుణాలన్ని వుండుట
కిర్లోస్కర్ ట్రాక్టర యొక్క విశిష్టత.
★ డీజల్ మరియు బాగుచేతలఖర్చు తక్కువ.
★ ధృఢమైన తయారు.
ఉత్కృష్టమైన సేవ మరియు సలహా.
బ్యాంకుద్వారా ఋణాన్ని పొందటానికి
సహకరించబడును.
తయారు చేయువారు.
కిర్లోస్కర్ ట్రాక్టర్స్ లిమిటెడ్,
58- ఎమ్. ఐ. డి. సి. ఏరియా.
సాత్పూర్, నాసిక్-422007.

— నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు అనుమతి పొందిన డీలర్లు —
శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్సు
ఇండస్ట్రియల్ ఎస్టేట్ :: (ఫోన్ : 1104) :: నెల్లూరు-4. —ప్రొ : అక్కిరెడ్డి రాజయ్య

గమనిక : మా కిర్లోస్కర్ ట్రాక్టరు పనితనమును గురించి మీరు తెలుసుకోవాలంటే— చౌదరిపాళెం : కావలితాలూకా, పెదచెరుకూరు: నెల్లూరుతాలూకా, రామానాయుడుపల్లి: ఉదయగిరి తాలూకా, రేబాల: కోవూరు తాలూకా గ్రామములలో కిర్లోస్కర్ ట్రాక్టర్లు పొందినవారిని విచారించి ఆర్డరు బుక్ చేయవలసినదిగా కోరుచున్నాము.

# అగ్గితెగులు మొలగొలుకులకు తీవ్రనష్టం కల్గిస్తున్నది!

వరిపంటను పురుగులతోబాటు అనేక రకముల తెగుళ్ళుకూడ ఆశిస్తూవుంటాయి. నెల్లూరుజిల్లాలో వరిపంటకు వచ్చు తెగుళ్ళలో ముఖ్యమైనది అగ్గితెగులు. ఈ తెగులు వరిపండించే 70 దేశాలలోను వరి పంటకు ఎక్కువ నష్టము కలుగజేయుచున్నది. మనరాష్ట్రములో ఈ తెగులు నెల్లూరు, చిత్తూరు, శ్రీకాకుళము, విశాఖపట్నము, నిజామాబాదు, హైదరాబాదు జిల్లాలలో ఎక్కువగా వస్తూ వుంటుంది.

ఈ అగ్గితెగులు వరిపంటకు "పైరిక్యులేరియా ఒరైజా" అనే శిలీంధ్రము వల్ల వచ్చు బూజుతెగులు(Fungal Disease). ఈ తెగులు సోకిన వరిపంటలో నూటికి 80 వంతులు నాశనము కావటము జరుగుతుంది. ఏమైనప్పటికీ తెగులు తీవ్రతనుబట్టి వంటపాడవుతూ వుంటుంది. మనదేశములో ప్రతి సంవత్సరము 2,66,000 టన్నుల వరిపంట ఈ తెగులువలన పాడవుతున్నట్టుగా అంచనా వేయబడింది.


శ్రీ జి. వెంకటరావు
(వరి పరిశోధనాస్థానం–నెల్లూరు)

1971 వ సంవత్సరము రెండవపంటలో దొంగనంబర్లు (సి. ఒ. 29) వేయుటవలన ఈ తెగులుసోకి తూర్పు గోదావరిజిల్లాలో కొన్నివేల ఎకరములలో పంట పూర్తిగా పాడయినది. తెగులు తీవ్రతను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు హెలికాప్టరు సహాయముతో మందు చల్లినప్పటికీ ఈ తెగులువలన పూర్తిపంట పాడైనది. రైతులు పంటనుకోయుటకు బదులు,తర్వాత పంట వేయుటకు దున్నివేసుకున్నారు. 1974లో మన నెల్లూరు ప్రాంతీయ వరిపరిశోధనాకేంద్రములో ఈ తెగులు సోకట వలన సన్న మొలగొలుకులు (బిపిపి.1) ఎకరమునకు రెండు తూములలో పు (60 కె జి) వరిపంట నిచ్చినది. ఈ ఉదాహరణలవలన మనము ఈ తెగులుయొక్క తీవ్రతను గుర్తించగలము

ఈ తెగులు వరిపంటకు ముఖ్యముగా మూడు దశలలో వస్తుంది:

1) నారుమడి: వరి నారు మడికి ఈ తెగులు సోకిన, ఆకులపై గోధుమరంగు చిన్నమచ్చలు ఏర్పడి, అవి క్రమేపీ కంటె ఆకారముగల మచ్చలుగా ఏర్పడి మచ్చలు చుట్టూ గోధుమవర్ణమువుండి మధ్యలో బూడిదరంగు వుంటుంది. ఈ మచ్చలు పెరిగి ఒకదానితో ఒకటి కలసి నారుమడి పూర్తిగా ఎండిపోయి చూచుటకు నారుమడిని నిప్పుతో తగులబెడితే ఏ విధముగా వుంటుందో అదే విధముగా వుంటుంది. అందుచేతనే దీనికి "అగ్గి తెగులు"

—తరువాత 10 వ పేజీలో



అగ్గితెగులుకు గురైన మొలగొలుకుల ఆకులు, వెన్నులు

# మల్లె –సస్యరక్షణ

నెల్లూరు, కోవూరు తాలూకాలు మల్లెతోటలకు ప్రసిద్ధి. మద్రాసు, బెంగుళూరు మార్కెట్లులో కూడా మన మల్లెలకు మంచి గిరాకీ వుంది. షుమారు 700 ఎకరాలలో ఈ వాణిజ్య పంట సాగులోవుంది. మల్లె సాగులో సస్యరక్షణ ఒక ముఖ్యమైన అంశము. మల్లెతోటవారు విధిగా ఒక చేతి పంపునైనా, మందులను పిచికారు చేయుటకు ఉంచుకొనవలయును. మల్లె నాశించు ముఖ్యమైన పురుగులనుగూర్చి దిగువ తెలపబడినది.

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం
డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్
(ప్లాంట్ ప్రొటెక్షన్)

### ఆకుతిను పురుగులు

గొంగళిపురుగులు ఆకులను కొరికి తినివేయును. దీని నివారణకు ఎండోసల్ఫాన్ 35 శాతము 500 మిల్లీలీటర్లు లేక సెవిన్ 50 శాతము ఒక కేజి ఎకరమునకు 200 నుండి 800 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయవలయును. ఎండ్రిన్ 20 శాతము 500 మిల్లీలీటర్లు లేక డి. డి. టి. 50 శాతము 1½ కేజి లేక ఫెనిట్రియాన్ 50 శాతము 300 మి॥ లీ॥ కూడా నీటిలో కలిపి స్ప్రే చేయవచ్చును.

### పూతరాలుట

పురుగు లార్వాదశలో మొగ్గలను కొట్టి రసమును పీల్చివేయును. అందుచేత పూత ఎరుపుగా తిరిగి వాడి, రాలిపోవును. మన ప్రాంతములో ఎక్కువగా మల్లెను ఆశించుచున్నది. దీని నివారణకు సెవిన్ 50 శాతము లేక ఎండోసల్ఫాన్ 35 శాతము పై చెప్పబడిన మోతాదులో స్ప్రే చేయవచ్చును. సుమిథియాన్ 300 మి॥ లీ॥ లేక రోగార్ 250 మి॥ లీ॥ ఎకరమునకు 300 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవచ్చును. స్ప్రే చేయుట వీలు కానప్పుడు, 10 కిలోల 10 శాతము బి. హెచ్. సి మరియు రెండు కిలోల సెవిన్ 10 శాతము కలిపి కాని లిండేన్ 10 శాతముగాని, పెరథియాన్ 2 శాతముగాని ఎకరమునకు 15 కిలోల చొప్పున ఉదయమునగాని సాయంకాలముగాని చల్లవలయును.

### ముడత

ఆకుల క్రింది భాగమున గుంపులు గుంపులుగా చేరి రసమును పీల్చివేయును అందుచే ఆకులు ముడతపడి వాడి రాలిపోవును.

నివారణ: రోగార్ 300 శాతము 250

–తరువాత 10వ పేజీలో

